# నూతన విద్యా విధానం - చర్చనీయాంశాలు

## I. ఎలిమెంటరీ విద్యలో అభ్యసన ఫలితాలు సాధించే దిశగా హామీ ఇవ్వడం

ఎలిమెంటరీ విద్యలో అందుబాటు మరియు నిలుపుదలల్లో పురోగతి ఉన్నప్పటికీ అధిక శాతం విద్యార్థులు కనీస అభ్యసనా స్థాయిలను సాధించడంలో విఫలమవుతుండడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఈ అంశంపై నిర్వహించబడిన అధ్యయనాలు విద్యార్థులు పాఠశాలల్లో కనీస నైపుణ్యాలు నేర్చుకోవడం లేదని సూచిస్తున్నాయి. 5వ తరగతికి చేరుకున్న విద్యార్థుల్లో చాలా మంది సరళమైన దానిని చదవడం మరియు సరళమైన గణిత ప్రక్రియలను చేయలేకపోతున్నారు. పిల్లల పరీక్ష ఫలితాలు చాలా నిరాశాజనకంగా ఉంటున్నాయి. ఎలిమెంటరీ స్థాయిలో 8 సంవత్సరాలు చదివే విద్యార్థులందరికీ కనీస జ్ఞానాత్మక నైపుణ్యాలు పెంపొందించేలా సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉన్నది.

ఇందుకోసం రాష్ట్రాల్లో ప్రారంభం నుండే చదువడం, రాయడం, అర్థం చేసుకోవడం, గణితం గురించి వివిధ కార్యక్రమాలను అమలుపరుస్తున్నారు. వీటికి చెందిన వీటికి చెందిన అభ్యసనా ఫలితాలను నిర్ధారించి, వాటిని మూల్యాంకనం చేసే పద్ధతులను నిర్ణయిస్తున్నాయి. జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (NCERT) జాతీయ స్థాయిలో 3, 5 మరియు 8వ తరగతుల్లో సాధించబడిన లక్ష్యాలపై మూడుసార్లు సర్వే చేసింది. రాష్ట్ర స్థాయిలో సర్వేలు నిర్వహించడానికి రాష్ట్రాలకు నిధులు కేటాయించబడ్డాయి. ప్రస్తుతం ఈ సర్వేలు వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు దశల్లో ఉన్నాయి. అనేక సంస్కరణలు కొనసాగుతున్నప్పటికీ ఎలిమెంటరీ స్థాయిలో బోధన-అభ్యసనను మెరుగుపరిచేందుకు విభిన్న పద్ధతులను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఎలిమెంటరీ పాఠశాల విద్యలో అత్యల్ప అభ్యసన సాధనకు, కారణాలను నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని మదింపు చేయడాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా బడి పిల్లల అభ్యసనా ఫలితాలను మెరుగుపరిచి, ఎలిమెంటరీ విద్యలో గుణాత్మకతను పెంచేందుకు తగిన సలహాలు ఇచ్చేందుకు వీలవుతుంది. గుణాత్మక సమస్యలు మరియు నిర్ణాయక అంశాలైనటువంటి శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అందుబాటు, సరైన విద్యా ప్రణాళిక, అభ్యసనా ఫలితాలపై ప్రభావం చూపే నూతన బోధనా విధానాలను ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

- మీ ఉద్దేశ్యంలో పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రమాణాల స్థాయి తక్కువగా ఉండడానికి కారణాలు ఏమిటి?
- విద్యార్థుల్లో భాష మరియు గణితానికి సంబంధించి కనీస నైపుణ్యాలు సాధించడానికి మనం ఏంచేయాలి?
- ఉపాధ్యాయులు తమకు వాస్తవంగా అందుబాటులో ఉన్న సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేలా చేయడానికి ఏం చేయాలి?

- 1 మరియు 2 తరగతులకు పూర్తిగా ఒకే ఉపాధ్యాయున్ని కేటాయించాలా?
- పాఠశాలల్లో పునాది స్థాయిలో బోధనాభ్యసన ప్రక్రియలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయ శిక్షణలో ఎలాంటి మార్పులకు నాంది పలకాలి?
- విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకర్షించేందుకు ప్రాథమిక పాఠశాలల్లో, ఫర్నీచర్, జంపఖానాలు, ఆట వస్తువులు, చార్టులు, బొమ్మలు మొదలగు సామగ్రి సమకూర్చడం లాంటి ప్రత్యేక చర్యలు అవసరమా?
- క్రీడలు, కళ మరియు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు ప్రాథమిక స్థాయి నుండే పరిచయం చేయాలని మీరు భావిస్తున్నారా?
- విద్యార్థి మదింపు విధానాలు ఏవి ఉండాలి?
- ఎలిమెంటరీ స్థాయిలో పిల్లలు నేర్చుకోవడానికి ఎన్ని భాషలు అందుబాటులో ఉండాలి?
- మన దేశంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రాథమిక/ ప్లే స్కూళ్ళ పరిశ్రమకు కారణాలేమిటి?
- అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఆశించే క్రమంలో రాష్ట్రాలు ఏ అంశాలకు ప్రాధాన్యతనివ్వాలి?

## II. సెకండరీ మరియు సీనియర్ సెకండరీ విద్యను విస్తరించడం

సార్వత్రిక ఎలిమెంటరీ విద్య సాకారమైన తరుణంలో సెకండరీ విద్యను సార్వత్రికం చేయడం హేతుబద్ధమైన తదుపరి చర్య. అంతేకాకుండా గుణాత్మక సెకండరీ విద్యను సార్వత్రికం చేయడమంటే ప్రదేశాలు, సంస్థల యాజమాన్యాలతో నిమిత్తం లేకుండా అర్హులైన మరియు సెకండరీ, ఉన్నత సెకండరీ విద్యలో పాలుపంచుకోవాలనే ఉత్సాహం కలిగిన 8 మరియు 10 గ్రేడుల విద్యార్థులందరికీ నిర్ధారించిన ప్రమాణాలు గల సెకండరీ విద్యావకాశాలను కల్పించడం. ఎనిమిది సంవత్సరాలు పాఠశాలకు వెళ్ళడాన్ని నిర్బంధం చేసిన విద్యాహక్కు చట్టం లాంటి సంకల్పాలు, కేవలం ఎలిమెంటరీ విద్యలో పాల్గొనే విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా రాబోయే సంవత్సరాలలో ఎలిమెంటరీ విద్య యొక్క అంతర్గత సామర్థ్యాన్ని గణనీయంగా పెంచి ఇంకా ఎక్కువ మంది సెకండరీ విద్యను కొనసాగించేలా చేస్తాయని ఆశించడమైనది.

అంతేకాకుండా నిలుపుదల మరియు ఉన్నత విద్యలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య ముఖ్యంగా అణచివేయబడిన వర్గాలలో పెరుగుతున్నందున ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకోవాల్సిన ఒత్తిడి సెకండరీ పాఠశాలలపై పెరుగుతోంది.

వివిధ సెకండరీ స్కూల్ సంస్థలు కేంద్రం ప్రవేశపెట్టిన విస్తృత పరిధి గల పథకాలను భౌగోళికంగా ఎక్కువ మందికి ప్రయోజనాలు చేకూరేందుకు లింగ భేదం లేకుండా అందరిని కలుపుకొని పోయేందుకు మరియు గుణాత్మకతను పెంపొందించేందుకు ICTని వాడేందుకు ఉపయోగిస్తున్నాయి.

సెకండరీ విద్యలో గుణాత్మకత ఉండేలా మరియు ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేలా దృష్టి పెట్టేందుకు ఒక సమగ్రమైన పథకంలా ఇపుడు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్.ఎం.ఎస్.ఎ.) రూపొందింది.

- లక్ష్యాత్మక వర్గమైన 14 నుండి 18 సంవత్సరాల వయసు గల వారికి గుణాత్మక విద్యను సమకూర్చడం మరియు అందించడం ఏ మేరకు చేయగలిగాం?
- దేశ వ్యాప్తంగా ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసిన వారికి విద్యా సౌకర్యాలను అందుబాటులోకి తేవడం ఎలా? బాలుడు/ బాలిక యొక్క సెకండరీ విద్యావకాశాలను నిరాదరణకు గురి కాకుండా చూడడం ఎలా?
- సెకండరీ విద్యా స్థాయిలో సామాజిక మరియు భౌగోళిక అసమానతలను ఎలా ఎదుర్కోగలము?
- గణిత మరియు విజ్ఞానశాస్త్ర పాఠ్యాంశాలలో విద్యార్థులు పాల్గొనేలా చేయడానికి ఎటువంటి చర్యలు అవసరం?
- గణిత, విజ్ఞానశాస్త్ర సబ్జక్టులలో అర్హులైన వారిని నియమించడానికి ఏం చర్యలు చేపట్టాలి? ప్రాథమిక, ఉన్నత స్థాయిల్లోని గణితం, విజ్ఞానశాస్త్రం బోధించే ఉపాధ్యాయుల అవసరాలను తీర్చడానికి ఏవిధమైన కార్యకలాపాలలో నిమగ్నం చేయాలి?
- సెకండరీ మరియు సీనియర్ సెకండరీ బోధనాభ్యసన ప్రక్రియలను మెరుగుపరిచేందుకు ICTని ఏ మేరకు ఉపయోగించుకోవచ్చు?
- సమస్యల సాధనలోనూ, సునిశితమైన శిక్షణలోనూ విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయుటకు ఏ ప్రక్రియలను ఉపయోగించాలి?
- సెకండరీ/ సీనియర్ సెకండరీ పాఠ్యపుస్తకాలను మెరుగుపరిచే అవసరం ఉన్నదా?
- ఉపాధ్యాయుల బోధనా పటిమను పెంచడానికి ఏం చేయాలి?
- సెకండరీ/ సీనియర్ సెకండరీ స్థాయిలో ఎన్ని భాషలను బోధించవచ్చు?
- పి.పి.పి. (PPP) ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్య నమూనా విద్యా స్థాయి/ పాఠశాలకు వెళ్ళే అవకాశాలను విస్తరించడంలో ఉపయోగించడం సాధ్యమా?
- విద్యా రంగంలో అనుభవాలను కలిగించడంలో, క్షేత్ర సందర్శనలు మొదలగు వాటిలో ICT ఆధారిత ప్రక్రియలు ఏ మేరకు సహాయపడగలవు?

**III. వృత్తి విద్యను బలోపేతం చేయడం**

ఒక దేశం యొక్క అభివృద్ధికి జ్ఞానాత్మక మరియు నైపుణ్యం గల మానవ వనరులు అవసరం. వృత్తి విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధి అనునవి వ్యక్తిగత ఉత్పాదకతను, ఉద్యోగాలిచ్చే వారికి లాభాన్ని మరియు జాతీయాభివృద్ధిని పెంచేలా తోడ్పడుతాయి. వృత్తి విద్య, వైవిధ్యభరితమైన కోర్సుల ద్వారా మానవుల యొక్క

నైపుణ్యాలు పెంపొందించేలా ముఖ్యంగా అసంఘటిత రంగంలోని వారికి మరియు పిల్లల్లో స్వయం ఉపాధికి దోహదపడుతుంది. కేవలం 7 నుండి 10% జనాభా మాత్రమే ఆర్థిక రంగంలో ఉన్నారు. కాబట్టి ఉత్పాదకతను పెంచేందుకు నైపుణ్యాలు గల కార్మిక శక్తిని మనకు అందించేందుకు వృత్తి విద్యను అభివృద్ధిపరచాలి. వృత్తి విద్యను అందుబాటులోకి తేవడం మరియు అందుబాటులో అవకాశాలను కల్పించడం అవసరమని ఎన్నో కమిటీలు నొక్కి వక్కాణించాయి. అంతేకాకుండా విద్యా వ్యవస్థలో వృత్తి విద్యను ఒక భాగం చేసేందుకు సిఫార్సు చేశాయి.

భారతదేశంలో సాధారణ విద్య మరియు వృత్తి విద్య వేర్వురుగా అమలుపరచబడుతున్నాయి. ఇవి రెండూ ఒక దానితో ఒకటికి సంబంధం లేకుండా నడుస్తున్నాయి. దీని వల్ల పై చదువులు చదవడానికి, ఉన్నత అర్హతలు సాధించడానికి వీలు కాదనే భయంతో ఎంతో మంది వృత్తి విద్యా కోర్సులలో చేరడానికి వెనుకంజ వేస్తున్నారు.

ప్రణాళికలు వేయడంలోనూ మరియు అమలుపరచడంలోనూ బలహీనంగా ఉన్న పరిశ్రమల శక్తిపై, ఎదగడానికి ఎటువంటి అవకాశాలు లేకపోవడంపై అనవసరమైన విద్యా ప్రణాళికలు మరియు కోర్సులపై మరియు శిక్షితులైన వృత్తి విద్యా ఉపాధ్యాయుల కొరతపై దృష్టి పెట్టేందుకు ఒకేషనలైజేషన్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పథకాన్ని 2014లో సవరించారు. వృత్తి విద్య కార్యక్రమాలపై ఒక సమగ్ర రూపాన్ని తెచ్చేందుకు 2013 డిసెంబర్‌లో NSQF ను ప్రకటించారు.

సాధారణ విద్యలో నైపుణ్యాలను సమైక్యపరిచేందుకు ఎక్కువ కృషి చేస్తున్నారు మరియు సెకండరీ విద్యలో వృత్తి విద్యను సరికొత్త దృష్టితో చూస్తున్నారు. నైపుణ్యాల అభివృద్ధిని విద్యా ప్రణాళికలో ఒక అంతర్గత భాగం చేసేందుకు మన విద్యా వ్యవస్థను అన్ని స్థాయిల్లో పునర్నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

- నైపుణ్య ఆధారిత విద్య పిల్లల ఉద్యోగావకాశాలకు తోడ్పడుతుందా?
- పాఠశాలలో వృత్తి విద్యను అమలుపరచడంలో ఎదురయ్యే సమస్యలు ఏవి?
- వృత్తి విద్యా శిక్షకుల లభ్యత మరియు వారికి శిక్షణ ఇవ్వడంలో సమస్యలేంటి?
- కొన్ని రాష్ట్రాలు వారి విద్యా ప్రణాళికలో వృత్తి విద్యను భాగంగా చేసి సమర్థవంతంగా అమలుపరుస్తున్నాయి. మిగిలిన రాష్ట్రాలలో దీనిని అనుసరించాలంటే ఏం చేయాలి?
- 12 లేదా 10 తరగతులకు వృత్తి విద్య 5 లేదా 6 సబ్జక్టులలో ఒకటిగా ఉండాలా? లేదా దానిని వేరే సబ్జక్టుగా పరిగణించాలా?
- విద్యార్థులలో వృత్తి విద్య ప్రాముఖ్యతను సంతరించుకోవాలంటే ఏం చేయాలి?
- ఉత్పత్తి ఆధారిత కోర్సులు కాకుండా సర్వీస్ సెక్టార్ కోర్సులను పరిచయం చేయవచ్చా?
- విజ్ఞానశాస్త్రం, గణితం, అకౌంటింగ్, కంప్యూటర్, చరిత్ర, భౌగోళికశాస్త్రం చదువుతున్న విద్యార్థులకు పై విషయాలతోపాటు వృత్తి విద్యను కలిపి చెప్పడం వలన వారి జ్ఞానం మరియు ఉద్యోగావకాశాలు పెరుగుతాయా?

- పాఠశాల స్థాయిలో విద్యార్థులు తాము ఏ కళ/ పరిశ్రమ/ సేవల వైపు వెళ్ళే నైపుణ్యాలను కలిగి ఉన్నారో తెలుసుకునేందుకు కౌన్సెలింగ్ అవసరమా? ఒకవేళ అవసరమైతే ఏ గ్రేడులో కౌన్సెలింగ్ జరపాలి?

## IV. పాఠశాల పరీక్షా విధానాలను సంస్కరించడం

ఎలిమెంటరీ మరియు సెకండరీ స్థాయిల్లో గుణాత్మకతను మెరుగుపరిచేందుకు, సమస్యా సాధన, విమర్శనాత్మక ఆలోచన మరియు కారణాలు చెప్పే నైపుణ్యాలపై దృష్టి సారించే పరీక్షా సంస్కరణలు ఎంతో అవసరం. అలాంటి సంస్కరణలు బోధనాభ్యసన ప్రక్రియలను మార్చి అభ్యసన ఫలితాలను మెరుగుపరుస్తాయి. గత కొద్ది సంవత్సరాలలో సి.బి.ఎస్.ఇ. CBSE తన అనుబంధ పాఠశాలల్లో, 10వ తరగతి బోర్డు పరీక్షను ఐచ్ఛికం చేయడం మరియు మార్కుల స్థానంలో గ్రేడులు వేసే పద్ధతి లాంటి విస్తృత పరీక్షా సంస్కరణలను ప్రవేశపెట్టింది.

విద్యార్థుల సంపూర్ణాభివృద్ధికి దోహదపడేలా వారిని ఎప్పటికప్పుడు మదింపు చేసే నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ.)ను బోలపేతం చేయబడింది. సి.సి.ఇ. ని అమలుపరిచేందుకు ఈ కింది కృత్యాలను తరగతిగదిలో చేయవలసి ఉంటుంది.

- పిల్లల ప్రొఫైల్ మరియు క్యుములేటివ్ రికార్డు తయారీ.
- సహజ్ఞానాత్మక స్థాయిలను మూల్యాంకనం చేయడానికి వివిధ కృత్యాలు.
- పిల్లలను మూల్యాంకనం చేసేందుకు పరిశీలన, తరగతిగదిలో ప్రశ్నించుట లాంటి పద్ధతులను పాటించుట.
- పిల్లలను ఈ ప్రక్రియలో భాగం చేసేందుకు బోధనాభ్యసన ప్రక్రియలను మెరుగుపరచాలి. దానికి మన వద్దనున్న సమాచారాన్ని ఉపయోగించాలి.
- ఉపాధ్యాయ-తల్లిదండ్రుల సమావేశాలలో పిల్లల అభ్యసన ప్రగతి గురించిన సమాచారాన్ని పంచుకోవడం కూడా సి.సి.ఇ.లో ఒక భాగం. తదనుగుణంగా రాష్ట్రాల బోర్డులు విద్యా ప్రణాళికలో పరీక్షా విధానాలలో మార్పులను ప్రవేశపెట్టారు. అయినప్పటికీ పరీక్షా విధానాలలో ఇంకా ఎన్నో సమస్యలున్నాయి. శల్యా వ్యవస్థలో ఉన్న ప్రస్తుత విధానాలను తీవ్ర స్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.
- సి.సి.ఇ. ని అమలుపరచడంలో ప్రభుత్వ పాఠశాలల అనుభవాలేమిటి?
- సి.సి.ఇ. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచిందా?
- నాన్ డిటెన్షన్ పాలసీ మరియు సి.సి.ఇ. కి సంబంధించి విద్యార్థుల, ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల అభిప్రాయాలేమిటి?

- 10వ తరగతి బోర్డు పరీక్షను నిషేధించడం మన విద్యార్థుల అభ్యసన స్థాయిలను తగ్గించిందా?
- విద్యార్థుల యొక్క మరింత మెరుగైన మదింపు కొరకు ఏ సంస్కరణలను సూచించవచ్చు?
- మన పరీక్షా విధానం కేవలం నోట్స్ నేర్చుకోవడాన్ని లేదా బట్టీ పట్టడాన్ని మాత్రమే మదింపు చేస్తుందా?
- విద్యార్థుల విషయావగాహనను, సమస్యా సాధన దక్షతను మరియు విమర్శనాత్మకమైన ఆలోచనలను మదింపు చేసే ప్రశ్నలుండే విధంగా మన పరీక్షా విధానం మారవచ్చా?
- మదింపు విధానాలు పిల్లల ఆలోచనలను మరియు వారి నవీకరణ శక్తిని ప్రోత్సహించే విధంగా ఎలా మారవచ్చు?

## IV. నిష్ణాతులైన ఉపాధ్యాయుల కోసం ఉపాధ్యాయ విద్యను పునసస్సమీక్షించడం/ శక్తివంతం చేయడం

ఉపాధ్యాయుల గుణాత్మకత మన దేశంలో ప్రధాన సమస్యగా ఉంటోంది. గుణాత్మకతను మెరుగుపరిచేందుకు మూలమైన వాటిల్లో ఉపాధ్యాయుల గుణాత్మకత ఒక ముఖ్యాంశం. ఉపాధ్యాయుల సామర్థ్యం మరియు వారి ఉన్ముఖీకరణం గుణాత్మకత పెంచేందుకు ఎంతో కీలకమైనవి. ఉపాధ్యాయుల కొరత తీర్చడం సెకండరీ పాఠశాలల్లో గణితం, విజ్ఞానశాస్త్రం మరియు భాషోపాధ్యాయుల కొరత తీర్చడం, ఉద్యోగంలో చేరే ముందు ఉపాధ్యాయుల గుణాత్మకతను పెంచడం, చేరిన తరవాత వృత్తిపరమైన అభివృద్ధికి తోడ్పడడం, ఉపాధ్యాయ వృత్తి యొక్క హోదాను పెంచడం, ఉపాధ్యాయుల ఉన్ముఖీకరణను పెంచడం, అభ్యసన ఫలితాలను రాబట్టడంలో వారిని జవాబుదారులుగా చేయడం, ఉపాధ్యాయ శిక్షణా సంస్థల మరియు ఉపాధ్యాయ శిక్షకుల విద్యావేత్తల గుణాత్మకతను పెంచడం లాంటి అనేక చర్యలను చేపట్టడం జరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ సెకండరీ మరియు ఎలిమెంటరీ స్థాయిలో అధిక సంఖ్యలో ఖాళీలు, శిక్షణ లేని ఉపాధ్యాయుల సమస్యలు, ఉపాధ్యాయ శిక్షణా సంస్థల్లో వృత్తి పట్ల అంకిత భావం కొరవడడం, శిక్షణ పొందే అంశాలు మరియు తరగతిగదిలో నిజంగా జరిగే వాటికి పొంతన లేకపోవడం, ఉపాధ్యాయుల గైర్హాజరు, ఉపాధ్యాయుల జవాబుదారీతనం మరియు బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించడం లాంటి అనేక విషయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గుణాత్మక ఉపాధ్యాయులను నియమించాలనే ఉద్దేశంతో CBSE కేంద్ర ఉపాధ్యాయ అర్హతా పరీక్ష Central Teacher Eligibility Test (CTET) ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలు TET ని ప్రవేశపెట్టాయి.

- ఎలిమెంటరీ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు ఏ ప్రత్యేక చర్యలు చేపట్టాలి?
- బోధనాభ్యసన యొక్క గుణాత్మకతను మెరుగులు దిద్దడంలో ప్రస్తుత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు ఎందుకు విఫలమవుతున్నాయి?
- పాఠశాల రంగంలో, ఉపాధ్యాయ విద్యను చుట్టుముట్టిన సమస్యలకు ఆచరణయోగ్యమైన పరిష్కారాలేవి?

- ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం తేవడానికి ఉపాధ్యాయ మదింపులు అవసరమా? ఉపాధ్యాయుల పనితీరుకు వారి పదోన్నతికి లంకె పెట్టవచ్చా?
- అన్ని బోధన/ బదిలీల పోస్టులకు, హేతుబద్ధీకరణ జరిగే విధంగా ఆటోమేటిక్ కంప్యూటర్ వ్యవస్థ ఉండవచ్చునా?
- అందరు ఉపాధ్యాయులు సంవత్సరానికొకసారి వృత్తిపరమైన శిక్షణ తప్పకుండా పొందేలా ఏ పద్ధతులను రూపొందించాలి?

**VI. మహిళలు, ఎస్సీ, ఎస్టీ మరియు అల్ప సంఖ్యాక వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వయోజన విద్య మరియు సార్వత్రిక పాఠశాల వ్యవస్థ ద్వారా గ్రామీణ అక్షరాస్యతను వేగవంతం చేయడం.**

**అక్షరాస్యత** అనేది విద్యాభివృద్ధి యొక్క అంతర్గత మరియు అమూల్యమైన భాగం. జనాభా పెరుగుదలను శిశు మరణాలను మరియు పేదరికాన్ని తగ్గించడానికి, లింగ సమానత్వాన్ని అందుకోవడానికి, నిలకడైన మరియు సంపూర్ణ పెరుగుదలకు అక్షరాస్యత దారి చూపిస్తుంది. అది ప్రజల్లో ప్రజాస్వామ్య విలువలు మరియు శాంతిని పెంపొందిస్తుంది. చారిత్రాత్మకంగా/ చరిత్ర పరంగా నిర్లక్ష్యం చేయబడిన జనాభా వర్గాలకు ఇది ఎంతో ముఖ్యం. సార్వత్రిక వయోజన విద్య సాధించడమే వయోజన విద్యా కార్యక్రమం మరియు సమయానుసారంగా మారుతున్న ఇతర విద్యా కార్యక్రమాల యొక్క ప్రాథమిక లక్ష్యం. 2011 జనాభా లెక్కల ప్రకారం 9.2 పాయింట్ల దశాబ్ద అక్షరాస్యతా పెరుగుదల ఉన్నప్పటికీ జాతీయ అక్షరాస్యతా స్థాయిలు 74.1 కంటే పెరగలేదు (2001లో 64.8 నుండి). 2011 జనాభా గణన, పురుషుల కంటే మహిళల అక్షరాస్యతే ఎక్కువగా ఉందని చూపింది. పురుషుల అక్షరాస్యత 6.86% అంటే 2001లో 75.26 నుండి 2011లో 82.14 వరకు పెరిగితే.. మహిళా అక్షరాస్యత 11.79% అంటే అదే కాలానికి 53.67 నుండి 65.46కు పెరిగింది. 2001లో 21.6%గా ఉన్న లింగ భేదం 16.7కు తగ్గింది. అయినప్పటికీ లింగ భేదం లక్ష్యంగా ఉన్న 10% కంటే ఇది చాలా ఎక్కువ. ఆవిధంగా ఈనాటికి కూడా ప్రణాళికా లక్ష్యాలు సాధించబడలేదు. మొత్తం మీద అక్షరాస్యత 5% తక్కువగా ఉంది. లింగ భేదం ఇంకా 6.7% తగ్గించాల్సి ఉంది. దానికి తోడు సామాజిక మరియు ప్రాంతీయ అసమానతలు ఉండనే ఉన్నాయి. వయోజన విద్య, వ్యావహారిక విద్య ద్వారా అక్షరాస్యత స్థాయిలను పెంచి, నిలకడగా ఉండేందుకు తోడ్పడుతుంది కనుక అది ఎంతో అమూల్యమైనది. జాతీయ అక్షరాస్యతా మిషన్ యొక్క కొత్త విభాగంగా 'సాక్షర భారత్' రూపొందించబడింది.

ఈ పథకం వయోజన విద్యను ప్రోత్సహించి, బలోపేతం చేసేందుకు ముఖ్యంగా మహిళలకు విద్యావకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తోంది. విద్యావకాశాలు అందుబాటులోకి రాని, అలాంటి విద్యనభ్యసించడానికి ప్రామాణిక వయసుదాటిన వారికి ప్రస్తుతం ఏదైనా విద్యను, వృత్తి విద్యను (నైపుణ్యాల అభివృద్ధి), శారీరక మరియు భావాత్మక అభివృద్ధి, ప్రత్యక్ష కళలు, నియోగిస్తున్న విజ్ఞానశాస్త్రం, క్రీడలు మరియు వినోదం లాంటివి నేర్చుకోవడానికి

అవసరమున్న వారందరికీ అవకాశం కల్పిస్తోంది. పురుషుల మరియు మహిళల అక్షరాస్యతా భేదాన్ని 10%కు మించకుండా ఉంచేందుకు మహిళా వయోజన అక్షరాస్యతపై దృష్టి పెట్టేవిధంగా 2012 నాటికి 80% అక్షరాస్యతను సాధించే లక్ష్యంతో ఈ పథకం రూపుదిద్దుకుంది.

అక్షరాస్యతలో చెప్పుకోదగిన పెరుగుదల ఉన్నప్పటికీ లింగ, సామాజిక మరియు ప్రాంతీయ అసమానతలు ఇంకా ఉన్నాయి. వయోజన విద్యా కార్యక్రమాలు విజయవంతం కావడం వల్ల, ప్రాథమిక పాఠశాలలు మెరుగుపడడం వల్ల అక్షరాస్యతలో పెరుగుదల ఉంది. ఏదేమైనా సామాజికంగా గిరి గీయబడిన వర్గాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి అక్షరాస్యతను పెంచే విధంగా వయోజన విద్యా కార్యక్రమాలను మరియు సార్వత్రిక విద్యా విధానాలను తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉంది.

- గ్రామీణ, బ్లాకు మరియు జిల్లా స్థాయిలో అక్షరాస్యతా కార్యక్రమాలను అమలుపరచడంలో ఆటంకాలేమిటి?
- పట్టణ నివాస ప్రాంతాల్లో, మురికివాడల్లో వయోజన విద్యా కార్యక్రమాన్ని అమలు చేయడం ఎక్కువ కష్టంగా ఉందా?
- అక్షరాస్యతా కార్యక్రమాలు సామాజికంగా వెనుకబడిన వారిని ఆశించినంత మేరకు ఎందుకు చేరుకోలేకపోతున్నాయి?
- అక్షరాస్యత స్థాయిల్లో ప్రస్తుతం ఉన్న అసమానతలను తగ్గించి, వేగంగా ప్రగతి సాధించాలంటే ఏ ఇతర వ్యూహాలను పాటించవలసి ఉంటుంది?
- వయోజన అక్షరాస్యత కొరకు సార్వత్రిక పాఠశాల విధానాన్ని విస్తరించాలా?
- అక్షరాస్యతా కార్యక్రమాన్ని వ్యాపింపజేయడంలో పాఠశాల విద్యార్థుల సాయాన్ని పొందవచ్చునా?
- వయోజన విద్యా కార్యక్రమంలో ప్రత్యేక నైపుణ్యాలను చేర్చి, జాతీయ జీవనోపాధి పథకంలో కూడా పాల్గొనేలా ఎలా చేయగలం?
- గ్రామీణ, బ్లాకు మరియు జిల్లా స్థాయిలో అక్షరాస్యత కార్యక్రమాలను అమలుపరచడంలో ఆటంకాలేవి?

## VII. పాఠశాల మరియు వయోజన విద్యలో ICT వ్యవస్థలను ప్రోత్సహించడం

విద్య యొక్క గుణాత్మకతను మెరుగుపరచడంలో ICT ఎంతో కీలక పాత్ర వహిస్తుంది. చాలా సెకండరీ పాఠశాలల్లో కంప్యూటర్ సౌకర్యాలు పరిమితంగా ఉన్నాయి. ఇది విద్యార్థులు వారి జ్ఞానాన్ని పెంచుకోవడానికి అవసరమైన ICT సంబంధిత నైపుణ్యాలను నేర్చుకోవడంలో అడ్డంకిగా మారుతోంది. ఉపాధ్యాయులు వారి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడాన్ని మరియు విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామగ్రిని తెచ్చుకోవడాన్ని పరిమితం చేస్తోంది.

పాఠశాల విద్యలో ICT కి సంబంధించిన జాతీయ విధానం, పాఠశాల వ్యవస్థను సమర్థించే ICT చట్రం యొక్క అభివృద్ధి కోసం ఒక దృక్పథం కలిగి ఉంది మరియు దానికై అవకాశాలను కల్పిస్తోంది. Mission Mode Project (MMP) పాఠశాల విద్యారంగం యొక్క సమగ్ర సాంకేతిక సమర్థతను కింద తెలుపబడిన అంశాల ద్వారా పెంపొందిస్తుంది. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థుల ICT నైపుణ్యాలను అభివృద్ధి చేయడం; అన్ని సబ్జక్టుల విషయాలను ముఖ్యంగా విజ్ఞానశాస్త్రం మరియు గణితశాస్త్ర విషయాలను ఇంగ్లీష్‌లో, హిందీలో మరియు అన్ని ప్రాంతీయ భాషల్లో డిజిటల్ రూపంలో పదిలపర్చడం; e-విషయాలను ఉపయోగించేలా ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చి ప్రోత్సహించడం, తరగతిగదిలో ICT సౌకర్యాలను కల్పించడం లేక ఒక ప్రాజెక్టర్, మళ్ళీ చార్జ్ చేసుకోవడానికి వీలైన బ్యాటరీని ఇవ్వడం మరియు ICTతో సంధానించబడిన విద్యను అమలుపరచడం; సంస్థ మరియు వ్యవస్థ స్థాయిలో ICTతో అనుసంధానించబడిన పరీక్షలను మరియు e–పాలనను కల్పించడంతోపాటు విద్య పోర్టళ్ళను ఏర్పాటు చేయడం పాఠశాలల్లో ICT అమలుపరిచే విధానాలెన్నో ఉన్నాయి. గుణాత్మకతను మరియు సామర్థ్యాన్ని సాధించడం కోసం లీవరేజ్ సాంకేతికతను మనం ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉన్నది.

- ICT ని అమలుపరుస్తున్నప్పుడు పాఠశాలలు ఎదుర్కొనే సాధారణ సమస్యలేమిటి?
- సాధారణ సమస్యలను ఎదుర్కొనేటప్పుడు ఏవైనా విజయవంతమైన పరిష్కారాలు దొరికాయా? ఉన్నాయా?
- దీనికి సంబంధించి రాష్ట్రాల యొక్క వివిధ అనుభవాలేమిటి?
- పాఠశాల మరియు వయోజన విద్యలో సాంకేతికతను ఏవిధంగా ఉపయోగించుకోవచ్చు మరియు ఏవైనా అత్యుత్తమ పద్ధతులుంటే వాటిని ఏవిధంగా పంచుకోవచ్చు?
- పాఠశాలల్లో ముఖ్యంగా విద్యుత్ కొరత లాంటి సమస్య ఉన్న రాష్ట్రాల పాఠశాలల్లో ICTఅమలు జరుగుతోందని మనమెలా ఖచ్చితంగా చెప్పగలం?

## VIII. విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగుపరచడం కోసం, పాఠశాల విద్యలో విజ్ఞానశాస్త్రం, గణితం మరియు సాంకేతికత బోధనకై నూతన జ్ఞానం, బోధనాశాస్త్రాలు మరియు పద్ధతులు

తరగతిగది వాతావరణాన్ని, బోధనా ప్రక్రియలను మెరుగుపరచడం కోసం అదనపు ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడమనేది సెకండరీ విద్యలో గుణాత్మకతను మెరుగుపరిచేందుకు తీసుకున్న చర్యలలో అత్యంత ముఖ్యమైనది.

అంతేకాకుండా సామాన్యశాస్త్రం, గణితం మరియు ఆంగ్లం బోధించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 10వ తరగతి బోర్డు పరీక్షలలో 80% విద్యార్థులు పరీక్ష తప్పడానికి కారణం గణితం, విజ్ఞానశాస్త్రం మరియు ఆంగ్ల

బోధన సరిగ్గా లేకపోవడమే. ఉన్నత సెకండరీ స్థాయిలో విజ్ఞానశాస్త్రంలో తక్కువ నమోదు మరియు గుణాత్మకత లేని విద్య మన దేశంలో విజ్ఞానశాస్త్రం విజ్ఞానశాస్త్ర వనరులు అభివృద్ధి చెందకుండా అడ్డంకులుగాఆ ఉన్నాయి. గణితం మరియు విజ్ఞానశాస్త్ర విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా తీసుకోవాలనుకుంటున్న చర్యలలో కొన్ని:

- ఇన్నోవేషన్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం ద్వారా పాఠశాలల్లో ప్రతిభావంతులను, వినూత్న పద్ధతులను అవలంభించేలా ప్రోత్సహించడం.
- విద్యార్థులను వారి తల్లిదండ్రులను లక్ష్యంగాక పెట్టుకొని భారీ ఎత్తును విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలను ప్రారంభించడం, సంచార పరిశోధనాశాలలను ఆరంభించడం – విజ్ఞానశాస్త్రం కేంద్రాలను నెలకొల్పడం.

విద్యలో గుణాత్మకత అనేది సహజంగానే కొన్ని విషయాలపై ఆధారపడి ఉంటుంది. వాటిలో కొన్ని కరికులమ్ (విద్యా ప్రణాళిక), అభ్యసన లక్ష్యాలు, అభ్యసన సామగ్రి, శాస్త్రీయ బోధనా ప్రక్రియలు, తరగతిగది మదింపు చర్యలు, తరగతిగదుల్లో ఉపాధ్యాయుల మద్దతు, పాఠశాల నాయకత్వం మరియు యాజమాన్య అభివృద్ధి. సమాజంలో ఉద్భవిస్తున్న సమస్యలను గుర్తించడానికి వాటిని పరిష్కరించడానికి సమయానుసారంగా కొత్త విద్యా ప్రణాళికా చట్రం అవసరం. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అభ్యసనా కార్యక్రమాలను రూపొందించడం అవసరం. ఈ కార్యక్రమాలు క్లస్టర్ మరియు పాఠశాల స్థాయిలో మార్పులు చేసుకోవడానికి వీలుగా ఉండాలి. అందువల్ల ఉపాధ్యాయులకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. 12వ ప్రణాళికలో సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం రాష్ట్రాలు తాము చేరవలసిన అభ్యసనా లక్ష్యాలను, వాటిని చేరడానికి అనుసరించాల్సిన వ్యూహాలను (పద్ధతులు, సామగ్రి, నమూనాలు మరియు కొలత) సంధానించుకోవాల్సిన అవసరం ఉంది.

**ఎలిమెంటరీ పాఠశాలల సంస్థాగత మదింపు:**

- మెరుగైన ఫలితాల కోసం బోధనాభ్యసన ప్రక్రియను గుణాత్మకంగా బలోపేతం చేయడానికి అనుసరించాల్సిన, ఆచరణ సాధ్యమైన వ్యూహాలేవి?
- అభ్యసనా స్థాయిలను మెరుగుపరచడానికి విద్యా ప్రణాళిక పునరుద్ధరణ నూతన బోధనాశాస్త్రాలు మరియు సాంకేతికతను ఏ ఏ రకాలుగా ఉపయోగించుకోవచ్చు.
- ఏ స్థాయి నుండి ఏ ఫలితాలను ఆశించాలో తల్లిదండ్రులకు తెలియని పక్షంలో/ సందర్భాలలో వారిని భాగస్వాములను చేయకుండా ఈ ప్రక్రియలు అనుకున్న ఫలితాలను నిజంగానే సాధించగలుగుతాయా? ఈ అంశాన్ని ఏవిధంగా పరిష్కరించగలం?

## IX. పాఠశాలలో ప్రమాణాలు, పాఠశాల మదింపు మరియు పాఠశాల నిర్వహణా వ్యవస్థలు

పాఠశాల నిర్వహణ; పాఠ్య, సహపాఠ్యాంశాల నిర్వహణ; పాఠశాలలో భౌతిక వసతులు; అధ్యాపకుల నిర్వహణ; నాయకత్వం; అభ్యసన ఫలితాలు మరియు విద్యార్థుల, వారి తల్లిదండ్రుల/ పాలకుల తృప్తి కారకాలు మొదలగువాటి గురించి తెలుసుకునే ప్రయత్నంలో **'పాఠశాల నాణ్యతా మదింపు మరియు గుర్తింపు వ్యవస్థ'** అనే సంస్థ ఆవశ్యకత ఎంతో ఉంది.

ఉత్తర్వులు–వాటి సమ్మతింపు, జిల్లా మరియు బ్లాకు స్థాయిలలో పాలనా అధికారులకు మరియు ప్రధానోపాధ్యాయులకు నిర్వహణా పద్ధతులలో శిక్షణ ఇచ్చుట, సేకరించిన సమాచారాన్ని లేదా సిద్ధాంతాలను మెరుగైన పాఠశాల ఫలితాల కొరకు ఉపయోగించుట, స్థానిక వనరులను ఉపయోగించుటకు స్థానిక సంఘాలను ప్రోత్సహించి పాఠశాల బాగు కొరకు పాటుపడుట మొదలగువాటి మరియు వాటి మధ్య సమతుల్యత గురించి ఉన్నతమై ప్రభుత్వ వ్యవస్థ పాఠశాలల గురించి ఉండవలెను. స్థానిక వర్గాలు మరియు పంచాయతీలు పాఠశాల బాగు కొరకు చురుకైన పాత్ర వహించలేదు. చాలా గ్రామాలలో పాఠశాల యాజమాన్య కమిటీలు/ గ్రామ విద్యా కమిటీలు ఏర్పడిననూ సమర్థవంతంగా పని చేయలేదు. మనందరి విశ్వాసం ఏమనగా.. గ్రామ పాఠశాలలో స్థానిక వర్గాలు చురుకైన పాత్ర పోషించిన అవి సఫలంగా పనిచేయును.

- పాఠశాల నిర్వహణలో స్థానిక వర్గాల పాల్గొనతను పెంచుటకు ఏ మార్గాలను సూచిస్తారు?
- పాఠశాల నిర్వహణలో పంచాయతీల పాత్ర ఏమిటి?
- పాఠశాలల మదింపు మరియు గుర్తింపు వ్యవస్థను ఏవిధంగా అమలుపర్చవచ్చు?
- పాఠశాలలకు గ్రేడ్‌లు ఇచ్చుటకు ప్రదర్శనా సూచికలు ఏమిటి?
- ప్రస్తుత అనుభవాలు ఏమిటి? స్పష్టమైన ఫలితాల కొరకు ఏవిధంగా మెరుగుపర్చవచ్చు?
- పాఠశాల అభివృద్ధి మరియు బాగు కొరకు జిల్లా, బ్లాకులలోని విద్యాధికారులను తీర్చిదిద్దే అవసరం ఉందా?

## IX. సమ్మిళిత విద్యను సాధ్యపరచడం - బాలికల, ఎస్సీల, ఎస్టీల, మైనార్టీల మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య

సామాజిక అందుబాటు మరియు న్యాయము అనేవి చాలా క్లిష్టమైన అంశాలు. పాఠశాలలో చేరికకు సంబంధించి ఈ సామాజిక వ్యత్యాసాలను తగ్గించగలిగినాము కాని అభ్యసనా స్థాయిలలో ఇంకా తేడాలు గమనింపదగినట్లున్నాయి. ప్రతికూల వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బాలికలు మరియు ప్రత్యేక అవసరాలు గల

పిల్లల్లో తక్కువ స్థాయిలో ఉన్నాయి. ఈవిధమైన తేడాలు భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంలో సాధించిన విజయం వారి నిలుపుదలలో విజయం సాధించలేకపోతున్నాము. అభ్యసనా స్థాయిలలోని తేడాల వల్లనే పిల్లలు ఎక్కువగా బడి మానుటకు దారి తీస్తున్నది. తక్కువ అభ్యసనా స్థాయిలో ఉన్న పిల్లలే డ్రాపవుట్లుగా మారుతున్నారు. కాబట్టి బాలికలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాల్గొనుటను పెంచుటకు ప్రత్యేకమైన Interventions కార్యక్రమాలు చేపట్టడం, ప్రస్తుతమున్న వాటిని పరిశీలించి లైంగిక, సామాజిక, జనిత తేడాలను పూడ్చవలెను. మెరుగైన సమ్మిళితం కొరకు ప్రత్యేకమైన వ్యూహాలను గుర్తించవలెను.

విద్యాహక్కు చట్టం వల్ల పాఠశాల విద్య సార్వత్రికమైనది. కాని ఇంకా కొన్ని వర్గాల పిల్లలు లబ్ధి పొందలేకపోతున్నారు. కొన్ని ప్రత్యేకమైన చర్యలు చేపట్టిననూ దీన్ని అధిగమించలేకపోతున్నాము.

బాలికలను పాఠశాలకు పంపడం లేదు. అంతేకాకుండా ప్రాథమిక స్థాయిలో విద్యను పూర్తి చేసిన వారిని ఉన్నత మరియు కళాశాల స్థాయిలో విద్యను కొనసాగించుటకు పంపడం లేదు.

- పాఠశాల విద్యలో అట్టడుగు వర్గాల వారి భాగస్వామ్యాన్ని పెంచడం ఎలా? ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వర్గాల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఏం చేయాలి?
- మన విద్యా సంస్థలు సమ్మిళిత విద్యకై ఏ చర్యలు చేపట్టవలెను?
- మీ అభిప్రాయంలో బలహీనవర్గాల పిల్లలను పాఠశాలలో పాల్గొనునట్లు ఆర్.టి.ఇ. ఏవిధంగా తోడ్పడింది?
- తల్లిదండ్రులు బాలికలను ఎందుకు పాఠశాలకు పంపరు?
- బాలికలు పాఠశాలకు వచ్చునట్లు చేయుటకై ప్రభుత్వం ఆచరించాల్సిన చర్యలేమి?
- బాలికలు పాఠశాలకు వచ్చునట్లు సమాజాన్ని ఏవిధంగా తయారుపర్చగలం? వేటిలో సమాజ తోడ్పాటును ఆశించగలం?
- మైనార్టీ సంస్థలను ఆర్.టి.ఇ. లో చేర్చకపోవడం వలన ఊహించని ఆపదలు ఏమైనా ఉన్నాయా?
- గిరిజన ప్రాంతాలలో ఏవైనా సాంప్రదాయ నైపుణ్యాలను ప్రోత్సహించవలెనా?
- బాలికా/ స్త్రీ విద్యలో చేర్చవలసిన ప్రత్యేక నైపుణ్యాంశాలు మరియు ఆర్థిక మరియు న్యాయ సంబంధిత అంశాలు ఏమైనా ఉన్నాయా?
- భాషా సంబంధిత సవాళ్ళను గుర్తించడం ఎలా? సవాళ్ళను అధిగమించుటకు సాధ్యమైన జవాబులు ఏమి?

## XI. భాషలను వృద్ధిపరచడం

బహు భాషా సమాజంలో, భాషా విద్యా ప్రాముఖ్యతను సంతరించుకుంది. భాషా పండితుల నియామకం మరియు పదోన్నతుల మధ్య వచ్చే ఆటంకములు కొన్ని కలవు. మనకు ఒక సమగ్రమైన భాషా విధానపత్రం లేదు. కావున వీటి మీద దృష్టిసారించవలెను. మన దేశంలో మనం త్రిభాషా సూత్రాన్ని పాటిస్తున్నాం. కనీసం పూర్వ ప్రాథమిక విద్యా దశలోనైనా మాతృభాషాభ్యసనను ప్రోత్సహించాలి. ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసించినందువల్ల ఉద్యోగాలు లభిస్తాయని భావించడం సాధారణమైన అంశంగా మారింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఒడిషా రాష్ట్రాలలో బహు భాషా విద్యలో ఒక క్రమానుసారమైన, ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు అమలులో ఉన్నట్లు తెలుస్తుంది. ఇవి 8 నుండి 10 గిరిజన భాషలను తన జాబితాలో చేర్చుకుంది. అసోం, చత్తీస్‌ఘడ్, బీహార్ మరియు జార్ఖండ్ రాష్ట్రాలు ఇంటి వద్ద పిల్లలకు ఉపయోగపడే సామగ్రిని (నిఘంటువులు, పఠన కార్డులు మొ॥వి) రూపొందించాయి. ఇవి విద్యా విషయ మాధ్యమానికి సహాయకారిగా ఉంటాయి. ఈ రాష్ట్రాలు మరింతగా అధిక సంఖ్యలో పాఠశాలలను విస్తరిస్తూ ఇతర భాషలను కూడా చేర్చుకుంటూ మరియు తరగతిగది బోధనను ద్విభాషా లేదా బహుభాషా మాధ్యమంలో ఉండేటట్లు తగు కార్యక్రమాలను చేపట్టాయి.

మాతృభాషలో విద్యా బోధన వలన గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడం మరియు వారి నిలుపుదల కనిపించింది. అదియేకాక వారి నాగరికతకు సంబంధించిన చిత్రాలు, వస్తువులు వాడడం వలన పిల్లలు బోధనా ప్రక్రియల్లో చురుకుగా పాల్గొనడం జరిగింది.

మాతృభాషలో విద్యా బోధన ద్వారా భాషా విషయ మరియు గణితలో ధనాత్మకమైన ప్రభావం చూపడాన్ని NCERT మూల్యాంకనంలో తెలిసింది. ఈవిధమైన బోధనా పద్ధతి లేని పాఠశాలతో పోలిస్తే భాషకు సంబంధించిన మౌఖిక, రాత పరీక్షలలో మరియు గణితంలో చాలా మెరుగైన ఫలితాలు ఉన్నాయి.

- పాఠశాలలో మీ పిల్లలు ఏయే భాషలను నేర్వాలనుకుంటున్నారు?
- పాఠశాల విద్యలో ఆంగ్లం, హింది మరియు ప్రాంతీయ భాషలకు ఏ స్థానాన్ని కల్పించాలి?
- పాఠశాల స్థాయిలో విద్యా విషయ మాధ్యమంగా ఏ భాషను ఎన్నుకోదలిచారు?
- పాఠశాలలో మాతృభాషా మాధ్యమంలో విద్యను ప్రోత్సహిద్దామా? లేదా బహుభాషా విద్యనా? వీటిని అమలుపర్చుటలో కలిగే ఇబ్బందులు ఏమిటి?
- త్రిభాషా సూత్రం మీద చర్చ జరుగవలెనా?
- ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునుటకు ఏ స్థాయిలో మరియు ఏవిధంగా విదేశీ భాషను పరిచయం చేయాలి?

**XII. సమగ్ర విద్య - విలువలు, వ్యాయామ విద్య, కళలు-జీవన నైపుణ్యాలు**

విద్య పిల్లల సర్వతోముఖాభివృద్ధికి సంబంధితం. పిల్లలు పాఠ్య ప్రణాళిక విషయాలే కాక భౌతిక, సాంఘిక, ఉద్యోగ–జ్ఞానాత్మక విషయాలను కూడా సాధించగలగాలి. వీటిని కూడా మనం మదింపు చేయాల్సిన అవసరం ఉంది. 12వ ప్రణాళిక పిల్లల సంపూర్ణ అభివృద్ధికై వ్యవస్థ కేంద్రీకృతమవ్వాలని ప్రారంభ చర్యలను సూచించింది. పాఠ్యాంశాలతో పాటు సహపాఠ్యాంశాలు కూడా మెరుగుపర్చాలి. సంపూర్ణాభివృద్ధి అనేది కేవలం సమాచారాలతో మరియు ఉపదేశాలతో సాధించలేము. దానికై మన పిల్లల దినచర్యలో వ్యాయామ విద్య, ఆటలు మరియు క్రీడలు కూడా పాఠ్య ప్రణాళికలో చేర్చాలి.

ఆర్.టి.ఇ.–2009 చట్టంలోని పట్టికలో పాఠశాలలు ఆట వస్తువులు మరియు క్రీడా సామాగ్రి సమకూర్చుకోవలెనని ఉంది. పట్టణ ప్రాంత పాఠశాలల్లో తగు వసతులు లేనందున పురపాలక పార్కులు, ప్రభుత్వ మైదానాలు ఈ పాఠశాలలకు నామమాత్రపు రుసుముతో ఆడుకొనే అనుమతి మరియు సౌకర్యం కల్పించవలెను. ఉపాధ్యాయులకు వారి ఉద్యోగ శిక్షణలో భాగంగా సమ్మిళిత వ్యాయామ విద్య మీద కూడా తరగతులు నిర్వహించడం లాంటి కొత్తదనంతో కూడిన కార్యక్రమాలు చేపట్టెను.

పాఠశాల విద్యలో దృశ్య మరియు ప్రదర్శన కళలు కీలక భూమికను పోషిస్తాయి. ఇవి పిల్లల సామర్థ్యాల ప్రదర్శనకు తావునిస్తాయి. బోధనాభ్యసన ప్రక్రియలో కళలు ఓ బలమైన ఆయుధంగా ఉపయోగపడతాయి. పిల్లల వ్యూహాలను, భావోద్వేగాలను, ఆలోచనలను స్వేచ్ఛగా తెలియపర్చుటకు కళలు దోహదం చేస్తాయి. ఈ రకమైన స్వేచ్ఛతో వారితో అభ్యసనలో ఉల్లాసంగా పాల్గొని కొత్త విషయాలను కనుగొనే ప్రయత్నం చేస్తారు. కళల ద్వారా జ్ఞానేంద్రియాలు ఉత్తేజం పొంది స్వేచ్ఛగా తమ సందేహాలను నివృత్తి చేసుకొంటూ విద్య నేర్చుకుంటూ నిత్య జీవితంలో అన్వయించుకొంటారు. ఈవిధంగా పిల్లల ఆలోచనలు, ప్రతిస్పందనలు, పరికల్పనలు, అవగాహనలు, సృజనాత్మకతలు వృద్ధి చెందుతాయి. పేరొందిన కళాక్షేత్రాలు/సంస్థలు మరియు కేంద్ర అకాడమీలు పాఠ్య ప్రణాళికలో కళలను సమ్మిళితం చేయడానికి మరియు తగు సూచనలు, సహకారం అందించడానికి తోడ్పడతాయి.

విలువలు, నీతులు, ప్రశంసాత్మక కళలు, వ్యాయామ విద్య, క్రీడలు మరియు జీవన నైపుణ్యాలు అన్నీ కూడా జ్ఞాన సముపార్జనలో అంతర్లీన భాగాలు.

- పాఠశాల విద్యా ప్రణాళికలో క్రీడలు, వ్యాయామ విద్య, కళలు మరియు చేతిపనులు, వృత్తి నైపుణ్యాలు మరియు విలువలు చేర్చుటకు స్థూల పద్ధతులు మరియు సమ్మిళితపరిచే ఉపకరణాలు ఏమి?
- ఇప్పటివరకు పొందిన అనుభవాలు ఏమి? వీటిని నిర్మాణాత్మకంగా ఏవిధంగా ఉపయోగించుకోవచ్చు?
- సమగ్ర విద్యను ప్రోత్సహించుటలో NCC యొక్క పాత్ర ఏమి?

## XIII. పిల్లల ఆరోగ్యానికి ప్రాముఖ్యత

పిల్లల ఆరోగ్య సేవలను మెరుగుపర్చు అవసరం ఎంతో ఉంది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ పిల్లల ఆరోగ్యాన్ని ప్రోత్సహించు చర్యల ప్రాముఖ్యతను గుర్తించింది.

మధ్యాహ్న భోజన పథకం ద్వారా, ప్రస్తుతం, పాఠశాల విద్యా విభాగం మరియు అక్షరాస్యత, MHRD, పాఠశాలకు వచ్చే పిల్లలు (6 నుండి 14 ఏళ్ళ వయస్సు వారు) పోషకావసరాలను తీరుస్తుంది. బడిఈడు పిల్లలు బడిలో చేరుట, నిలుపుదల మరియు వారి హాజరే గాక పిల్లల పోషక స్థాయిలను మెరుగుపర్చుటకు National Programme of Nutritional Support ని ఆగస్టు 1995లో ప్రారంభించింది. ఇదే కార్యక్రమాన్ని ప్రాథమికోన్నత తరగతులలోని పిల్లల కొరకై విస్తరించి National Programme of Mid Day Meals in Schools అని 2008-09లో పేరు మార్చి చేపట్టారు. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం (i) 1 నుండి 8 తరగతులలోని పిల్లల పోషక స్థాయిని మెరుగుపర్చుట (ii) బలహీనవర్గాలకు చెందిన పిల్లలు బడికి క్రమం తప్పకుండా వచ్చుటకు మరియు వారు తరగతిగదిలో నిర్వహించే పనులలో ఏకాగ్రతతో పాల్గొనుట (iii) కరువు ప్రభావిత ప్రాంతాల్లో, వేసవికాలంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోషకాలు అందించుటకు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రభుత్వ, ప్రభుత్వ సహకార, స్థానిక విభాగ పాఠశాలల్లో 1 నుండి 8 తరగతులలోని పిల్లలకు వర్తిస్తుంది. అయినప్పటికీ పోషకలేమి, ఆకలి మరియు బలహీనమైన ఆరోగ్యం మొదలగు సమస్యలు పిల్లల హాజరు మరియు వారి విద్యా నైపుణ్యాల ప్రదర్శనను ప్రభావితం చేస్తుంది.

స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ చేపట్టిన Integrated Child Development Services (ICDS) పూర్వ ప్రాథమిక విద్యలోని సవాళ్ళను ఎదుర్కొంటూ మరో ప్రక్క పోషకలేమి యొక్క విష వలయాన్ని ఛేదిస్తూ అనారోగ్యం, తగ్గిన అభ్యసన శక్తులు మరియు మరణక్రమం వాటిని కూడా అధిగమిస్తుంది. 0 నుండి 5+ వయస్సు పిల్లల ఆరోగ్యం మెరుగుపర్చడమే ICDS యొక్క ముఖ్య ఉద్దేశ్యం. తద్వారా పిల్లలు మానసిక, భౌతిక మరియు సాంఘిక అభివృద్ధికి పునాది వేయబడును. మరణాలను, అనారోగ్యాలను, పోషకలేమిని తగ్గించవచ్చు; మరియు పాఠశాల డ్రాపవుట్, పాలసీల అనుసంధానం మరియు పిల్లల అభివృద్ధికై వివిధ విభాగాల మధ్య నిర్వహణ; మరియు స్త్రీలలో పిల్లల పోషణ-పెంపకం మరియు ఆరోగ్య విద్య మొదలగునవి మెరుగుపడును.

- పిల్లల ఆరోగ్యానికై M/O Health, WCD & SEL చేపట్టిన పథకాల (స్కీమ్‌ల) ఫలితాలు ఏమి?

- ప్రస్తుతమున్న స్కీమ్‌లు క్రమరీతిలో సంపూర్ణ ఫలితాలు సాధించుటకు పూర్తి స్థాయిలో అమలవుతున్నాయా? లేనిచో ఏవిధంగా అడ్డంకులను అధిగమించవచ్చు?
- పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఏ చర్యలు చేపట్టవచ్చో సూచించగలరు. రాష్ట్ర స్థాయి అనుభవాలను కేంద్ర స్థాయిలో అనుసరించవచ్చు.
- పాఠశాల విద్యా వ్యవస్థలో ప్రతి ఒక్క పిల్లవాని ఆరోగ్య వివరాలను ఏవిధంగా track చేయవచ్చు? ఆ వివరాలు రాష్ట్రం మరియు కేంద్రంలో అందుబాటులో ఉండవలెను.